శ్రీ

శుద్ధాంధ్ర నిర్వచన

# సత్యావివాహము


గ్రంథకర్త:

అష్టావధాని,

జంగా హనుమయ్యాచౌదరి

బెజవాడ:

ఆంధ్రగ్రంథాలయ ముద్రాశాల ([illegible]) యందు

క. కోదండరామయ్యగారిచే

ముద్రింపబడియె.

1925.



652

కాపీరైటు


క్యాలికో బైండు రు 0-12-0]    [పేపరు బైండు 0-8-0

గ్రంథకర్త:

జంగా హనుమయ్యచౌదరి.

# పీఠిక

మృదుమధురమగు మనయాంధ్రవాఙ్మయమునందుఁ గావ్యనియమములు కర్ణాట ద్రవిడ సంస్కృతాది భాషలనుండి యాదికవులు సేకరించి గ్రంథరచనమునకు దొరకొనిరని పరిశోధకులు వాకొనుచున్నారు. నన్నయభట్టారకుఁడు మొదలు అల్లసాని పెద్దనవఱకుఁగల కవులందఱు సంస్కృతాంధ్రమిశ్రముగఁ గావ్యము రచించుచుఁ బ్రాగల్భ్యమునకుమాత్రము అందందు శుద్ధాంధ్ర పద్యములు చిత్రగర్భబంధకవిత్వములు వ్రాయుచు వచ్చిరి. శ్రీనాథునినాటనుండి తెలుఁగుకవిత సంస్కృతపదభూయిష్ఠమై చాలవఱకు నాంధ్రత్వమునే మఱచినది. ఆధునికకవులలోఁ బలువురు తామువ్రాయునది యాంధ్రకావ్య మనుమాట మఱచికొఁబోలు కేవల సంస్కృతసమాసబంధురముగఁ బొత్తములవ్రాసి యాదికవుల యాదర్శము దూరగులైరి.

ఈ యదనున మధురతరమగు నాంధ్రవాఙ్మయము ప్రబంధరచన యోగ్యము, మనోహరతరమని సాటి శుద్ధాంధ్రకావ్యరచనమునకు మార్గదర్శకుఁడైన పొన్నిగంటి తెలగన్న ప్రశంసాపాత్రుఁడు. ఆంధ్రభాషావ్యక్తిత్వము నీయనఘుఁడు కావ్యముఖమునఁ జిత్రించుటాది పలువురు కవులు శుద్ధాంధ్రకావ్యకల్పనాభిముఖులగుట కవకాశము చిక్కినది. తెలగన్నకవి తెలుఁగుబాస నుద్ధరించుటకే భాషానామము దాల్చి యుండనోపు. శుద్ధాంధ్రభాషాస్వరూపనిరూపణమునకు లక్ష్యలక్షణములు చాలినన్ని లేనితరుణమునఁ దాను

శుద్ధాంధ్ర గ్రంథరచనము గావింప దొరకొనుట కష్టసాధ్యమని యాతఁడీ క్రిందివిధముగ యయాతిచరిత్రమునఁ గృతిపతి యనినటుల వ్రాసికొని యున్నాఁడు.

"ఉ॥ అచ్చ తెనుంగు పద్యమొకటైనను గబ్బములోన నుండినన్
హెచ్చని యాడుచుందురదియెన్నుచుఁ బెద్దలు పొత్తమెన్ని ని
ట్లచ్చ తెలుంగునన్ నొడువ నందులచందమెఱుంగువారు నిన్
మెచ్చరొ యబ్బురంబనరొ మేలనరో కొనియాడరో నినున్"

శుద్ధాంధ్ర గ్రంథరచనమునకుఁ ద్రోవదీసి కావ్యరచనమునఁ గృతార్థుఁడైన తెలగన్నకు బిదపఁ గూచిమంచి తిమ్మకవి క్రొత్తపోకడలతో నచ్చతెనుంగు కృతుల రెంటిని మనోహరముగ వ్రాసెను. ఆవల శుద్ధాంధ్రకవితలోఁ జిత్రరచనలు గూర్చి మరింగంటి సింగరాచార్యకవి సీతాకల్యాణాది శుద్ధాం నిరోష్ఠ్యగ్రంథముల రచించి యందు నిరోష్ఠ్యాది వింశతి ప్రబంధనిర్మాణుఁడనని చెప్పుకొనెను. ఆధునికులలో శుద్ధాంధ్ర ధ్రగ్రంథరచనాధురీణులు కొలఁదిమంది కలరు వీరిలో సత్యవిజయము రచించిన పార్థసారథికవి, శుద్ధాంధ్రనిర్వచన నిరోష్ఠ్యనలచరిత్రాదులు వ్రాసిన వీరేశలింగంపంతులువారు లోనగు కవివర్యులగ్రగణ్యులు. వీరందఱు శుద్ధాంధ్రసారస్వతమునకుఁ బ్రాణదానము గావించిన ధన్యులు.

పూర్వోక్త చరిత్రవిశిష్టమగు శుద్ధాంధ్రమున సత్యావివాహమును నాలుగాశ్వాసముల నిర్వచనకావ్యముగ వ్రాసి యాంధ్రభారతీ చరణసన్నిధిని సమర్పించి ధన్యుఁడైన కవి జంగా హనుమయ్య కమ్మకులజుఁడు. ఈయన గురుసేవఁజనను

స్వకృషివలనను సారస్వతాభినివేశము నార్జించి యీ నిర్వచన శుద్ధాంధ్రకావ్య మొనరించెను. ఇందలి ప్రధాన కథాంశము భాగవతమునందుండి తీసికొనఁబడి ప్రబంధానుకూలములగు కొలఁదిమార్పులు గావింపఁబడెను. మూలానుసారమగు జాంబవతీ పరిణయము కూడ నిందుఁ జేర్పఁబడెను. పూర్వకవులవలెఁ బ్రకృత గ్రంథకర్తయు నీసత్యావివాహమునఁ గథాంశమునకంటె వర్ణనాంశమునకే ప్రాముఖ్య మొసంగెను. అందుచేఁ బురవర్ణనము, నాయికావర్ణనము, శ్రీకృష్ణసందర్శన వర్ణనము, వివాహవర్ణనము లోనగు వర్ణనాంశములు గ్రంథభాగము నావరించుటచేఁ గథాకల్పనమునఁ గవికృషి చేయ నవ్వుతి కాదయ్యెను. అగుఁగాక! కవిత మృదుమధురముగను కూర్పు బింకముగలదిగను ధార శుద్ధి గలదిగ నుంటచే నీగ్రంథము చదువఁ జదువఁ జవులూరుచున్నది. కవి యాధునికుఁడని తెలుపకున్నచో నీకబ్బము తొల్లింటి కవి చెప్పెనని భాషాపరిశోధకుఁడేని విశ్వసింపఁదగినంత సారళ్యముగ నీ శుద్ధాంధ్రగ్రంథ మలరారుచున్నది. ప్రథమ ప్రయత్నమైనను గవి యిందు కృతకృత్యుఁడయ్యెనని మావిశ్వాసము. గ్రంథమునందలి కొలువువర్ణనము మనోహరముగ నున్నది. అందందుగల సామెతలు మనోజ్ఞములుగ నున్నవి. మూడవ యాశ్వాసములో సత్రాజిత్తు సోదరునకై విలపించు భాగమునఁ గవి తనకుఁగల రచనా కౌశలము బూర్తిగఁ జూపియున్నాఁడు.

తమ్మునిఁ, శ్యమంతకమును గూర్చి విలపించు,

సీ॥ "తమ్ముఁడా! హా! శ్యమంతకమా"

అనుపద్యము రచనాప్రాగల్భ్యమున భాగవతము నందలి సత్యాసంగ్రామములోఁగల "రాకేందుబింబమై రవిబింబమై యొప్పు" అనుపద్యము పొందనగు గౌరవము బడయఁదగియున్నది. సత్యాకృష్ణుల క్రీడావర్ణన మీనాటి నాగరకులకంటెఁ బ్రబంధపాఠకుల నానందపఱచును.

యవనపదములు కొన్ని దేశ్యములుగ నీకావ్యమునఁ బ్రయోగింపఁబడెను. ఇండియా, సబ్బున, మైచికిలి యొనర్చుట లోనగు పదములుఁగూడ నిందుఁగలవు. కథాంశములు తెలుపువాఁడు సూతుఁడు, వినువారు మునులుగాన నీరెంటిని సూతునిచేఁ జెప్పించుట బాగుండదని మాతలంపు.

గ్రంథప్రచురణమున కవకాశము లేక చిరకాలము నుండి నిలువయుంచఁబడిన యీప్రబంధమును విని యానందించి భాషాభిమానముచే ముద్రించి ప్రకటింపఁదోడ్పడిన సారస్వతరసజ్ఞులు సుదారశీలురునగు మ. రా. రా. శ్రీ జవ్వాజి వీరయ్యగారియెడఁ బాఠకులు కృతజ్ఞులు కాకపోరు.

ఆంధ్రసోదరు లీ నూతనగ్రంథము నాదరించి యిందలి గుణముగ్రహించి కవిశ్రమ సార్థకమొనరించి యింక నిట్టిగ్రంథములను రచింపఁ గవిని ప్రోత్సహింతురని మావిశ్వాసము.

నందిగామ,
9—10—25.

ఇట్లు భాషాసేవకులు,
శేషాద్రిరమణకవులు, శతావధానులు.

# మనవి

అయ్యలారా! నావిన్నప మించుకయాలకింపుఁడు. ఈ యచ్చతెలుఁగుకబ్బమును నేను సుమారు పదియేండ్లక్రిందట వ్రాసియుంటిని. అచ్చతెలుఁగనఁగా దొలుతటి కబ్బములయందు వాడినట్టియు నిప్పుడు లోకులు వాడుచున్నట్టియుఁ జులకనై యందమైనబాస. ఇది కలగూరగంపవంటిది. ఇదియకాదు, జగమునంగల బాసలన్నియు నిట్టివే. ఈ తెలుఁగునందు సంస్కృతముకాని పలుకులన్నియు నుండును. పేరులు, బిరుదులు వచ్చునప్పుడు సంస్కృతముకూడ వాడబడును. తక్కిన సంస్కృతపుమాటలనుమాత్ర మేలపలుకకూడదనిన నవియన్నియు నించుకంత మార్పుఁజెంది తెలుఁగై తెలుఁగునందు గలిసియే యున్నవి. చాలమందికీ తెలుఁగు చిన్నబాసయనియు దీనియందేపొత్తములును వ్రాయుటకు వీలులేదనియుఁ దలంపు. అట్లుగాక దీనిని జాలపెద్దబాసగాఁజేసి దీనియం దన్నిరకములపొత్తములను పాటలు పద్దెములవగైరాలతో నింపుగాఁ గూర్చవచ్చునని తలంచి పొన్నిగంటి తెలగన మొదట నీక్రొత్తదారిం ద్రొక్కెను. తరువాత కూచిమంచి తిమ్మనమొదలగువారీదారి నడచిరి. ఈదారియం దేమిమంచికలదనిన తెలుఁగుకన్నియను సంస్కృతమను దేవేరికి నూడిగఁపుఁగత్తెనుగాఁ జేయకుండుటయుఁ దెలుగువారందరు సంస్కృతమును నేర్చియుండినఁగాని తెలుఁగుపొత్తములు తెలియవీలులేదను గాసిఁ దొలఁగించుటయును; అయితే తెలుఁగువారు సంస్కృతము నేర్చుటయే గాసియనుచున్నాఁడవుగదా! తెలుఁగులోనికి పరాయి బాసల

మాటలన్నియు జేర్చుకొనుట కొడంబడుచున్నారే, యవి యన్నియు నేర్చుటకేమియుఁ దిప్పలులేవా యందురేమో. పరాయిబాసల మాటలన్నియుఁ జేర్చుకొనుటకు మున్నటికైసరు లొప్పియుండలేదు. తెలుఁగువారికి మామూలుగాఁ దెలిసి యుండి తెలుఁగుమాదిరిగానే వాడుకొనుచున్న మాటలవరకే యని తెలియుఁడు. నేటివరకుఁ జాలమంది కైసరులు సంస్కృతపు నుడులవరుసయనెడి యినుపగొలుసునకుఁ జివర నొకచిన్న తెలుఁగుపలుకనెడి యుచ్చునుపెట్టి యిది చేదతాడనఁ జొచ్చిరి. ఈ తెలుఁగుబావిలోని నీటిని చేదుటకు గొలుసును పట్టి లాగగలిగినవాఁడు, నుచ్చునుతీయగలిగినవాఁడు గావలసి వచ్చినది. ఇనుపగొలుసునుమోసి లాగగల్గినవాఁ డుచ్చుతీయ లేఁడు. ఉచ్చుఁదీయనెఱిఁగినవాఁ డినుపగొలుసును లాగఁజాలఁడు. చేదను తయారుచేయుటకుఁ గమ్మరిపనియుఁ గాపుపనియుఁ దెలిసినవాఁడు గావలయును. ఈచేదకు తెలగనకొబ్బరి, జనుప, గోఁగు మొదలగు నారలతో తాడువేసి చూపించినాఁడు. ఇట్టితాడు చేదకు మిగుల బాగుగానుండును. ఈలాగున పెద్దపెద్ద మోకులనువేసి తెలుఁగుతేరులను జులకనగా మనము లాగవచ్చును. పరాయిపలుకులు మనము గైకొనిన మన తెలుఁగుచెడిపోయి తెలియకుండఁబోవునని కొంద రెంచెదరు. మున్నటి సంస్కృతపుగబ్బములందును, సంస్కృతముగలసిన తెలుఁగు పొత్తములందును, ప్రాఁబల్కులయందును, గ్రీకు, తురక, అరబ్బి, పారసీకుల మాటలెన్నియో చేరియున్నవి. మనకు పొంతనున్న ద్రవిడ, కర్నాటక, మహారాష్ట్ర, ఘూర్జర, ఓఢ్ర, హిందీమొదలగు బాసలు మనబాసయందు చేరియున్న

మాటఁ జెప్పనక్కఱయే లేదు. అట్టిమాటలన్నియు నిప్పుడు వినవింపై, కనసొంపై మనకుఁ జులకనగా దెలియుచుండుట లేదా? మొదట నేబాసయు నొరులమాటలు గైకొనక పెంపొందదు. ఒరులమాటలు విని కైకొననొల్లనివారు మోటు వారగుట నిక్కము. కావుననే తెలుఁగుబాసకును సంస్కృతపుఁ జేయూఁత యగత్యమని దానిసాయమును గోరిరి. తెలుఁగు బాసను పెంపుఁజేయఁ దలఁచిన వా రట్టి సాయము నెట్టి యిక్కట్టుననో, యెట్టిమార్పుననో కైకొనవలసి యుండ, జాల మంది కైసదులు తెలుఁగును రూపుమాపి పనికత్తెను జేసి సంస్కృతమును పెండ్లికూఁతురింగావించిరి. అన్ని బాసలవారును తమతమ బాసలను పెంచుకొనుచుండ మనవారు మనబాసను మఱచిపోయిరి. ఇప్పటివారిలో జక్కఁగాఁ జదివినవారునైతము చాలమందులకు తెలుఁగుపలుకు లెఱుఁగరని గట్టిగాఁ జెప్పఁ గలను. మున్ను తెలగన వగైరాలు తెలుఁగుగన్నియను గారా బము జేయుచు దొరకిన సొమ్ములు దెచ్చిపెట్టి బొట్టుంగాటుక దీర్చి జిలుఁగుఁ బుట్టముఁ గట్టనిచ్చి మనకుఁ జూపించినారు. మనమిప్పుడైనను దానిని మన్నించి పంచదారను దినిపించి పాలను ద్రావించి పెంచవలెను. రైలు, టైము, మైలు, సబ్బు, రోజు, రకము, తరహా, తహశీలు, వగైరా, తాలూకు, బాపతు మొదలగునవి మొదట పరాయిమాటలైనను నానా టికి మనతెల్గువారి కందరికి బాగుగాఁ దెలియుటచే నీపలుకు లిప్పుడిట్లే వాడుట కెంతయో తగియుండును. వీనిని మఱి యొకరీతిని దెనుఁగునకుఁ గాని, సంస్కృతమునకుఁ గాని మార్చిన యెడల వంకరదారిని నడచిన ట్లుండును. కావునఁ దెలుఁగు

వారి కందఱికిఁ దెలిసిన పలుకులన్నియుఁ దెలుఁగనియే యెంచి మున్నటి పెద్దలు వారినాఁటి కెఱిగిన నుడువులను కబ్బములందు వాడియున్నారు. ఈబాట నెఱిఁగియుండియు నిప్పటివారు నాఁడు నూతుఁడు జడదారుల కిట్టి క్రొత్తమాటలతోఁ జెప్పుట కలుగునాయని యడుగుచున్నారు. తెలుఁగుబాస పుట్టకముందెన్నఁడో చలిగట్టు వద్దనున్న హిందీ, బెంగాలీ, తబిసులకు నూతుఁడీ తెలుఁగు పద్దెములతో జెప్పుట మాత్రము బొసఁగునా? పొసగదు. ఎచ్చోటనున్న వా రచ్చోట నప్పుడు వాడెడి బాసతోఁ గతలు, పద్దెములు, పాటలు నుడువు చుందురు. కాని వెనుక నాకతజరిగినతరియందు వారుమాటలాడిన బాస యేదియో తెలిసి చెప్పుటకు వీలగునా? అట్లొకానొకడు నేర్చిచెప్పినను వినువారికిఁ దెలియునా? తెలియదు. కావున నప్పుడు వాడుకలోనున్న బాసతోఁ గైతజెప్పుట తగునని మున్నటివారు లాతిబాసలలోని పలుకులు నెల్లఱికిఁ దెలిసినవి కబ్బములందు వాడియుందురని నానమ్మకము.

నా యీ కబ్బమునందు నా నేరమిచేఁ గల్గిన తప్పులును బొరపాట్లును పలుచోట్లఁ గల్గియుండవచ్చును. తెలిసినవారు వానిని నాకుఁ దెలిపినయెడల సంతసముతో నందుకొని రెండవ కూర్పునందు సవరించుకొనియెదను.

ఈపొత్తము నచ్చుగూర్చుతఱియందు నేను చిత్తు కాపీలు చూచుటఁ గలుగనందున నచ్చుతప్పులుఁ గొన్ని పడియున్నవి. అచ్చుఁగూర్చుటకిచ్చిన వ్రాతకాపి యొకపిల్లవాఁడు వ్రాసినదగుటచే బండిఱాలు, అరసున్నలు వ్రాసియుండలేదు.

ఇట్టి చిన్న చిన్న నెఱసులకై తెలిసినవారు నన్ను దూఱకుండు దురు గాకయని వేడుచున్నాఁడను.

నైజాంయిలాకా వరంగల్ జిల్లా మధిరతాలూకా, యిల్లూరను పీట న్నివాలసిల్లెడివారును, కమ్మవారును నగు మహారాజరాజశ్రీ జవ్వాజి వీరయ్యజమీందారుగారీపాత్రము నచ్చుగూర్పించుట కయ్యెడిసొమ్మంతయు నిచ్చి నాపైఁ గూర్మియుఁ దెలుఁగుగన్నియపై గారవమును జూపించి తిరమైన వాసియు వన్నెయుం గడించిరి. కావున వీరికిని, ఈపాత్రమునందలి పీఠికను వ్రాసిపంపిన శతావధానులగు శ్రీమాన్ శేషాద్రిరమణకవులకును కడుంగడుసంతసమున జోహారులం గావించుచున్నాఁడను.

| | |
|---|---|
| వీరులపాడుగ్రామం, | ఇట్లు, |
| నందిగామతాలూకా. | |
| 13-10-25. | అష్టావధాని,జంగా హనుమయ్యచౌదరి. |

# పండితాభిప్రాయములు

సుప్రసిద్ధశతావధానులు నుభయభాషాకోవిదులు నగు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు కడియం నుండి యిట్లు వ్రాయుచున్నారు.

"మీపుస్తకము (సత్యావివాహము) చేరినది. అచ్చ తెలుఁగు కవనమైనను, మృదుమధురపదభూయిష్టమై రసయుక్తమై నిర్దుష్టమై కడుంగడుఁ జక్కఁగానున్నది. మీ కింకను భగవంతుఁ డిట్టి చక్కనికబ్బములను రచించుపూనిక నభివృద్ధి పఱచి యాయురారోగ్యైశ్వర్యప్రదుఁడై యలరించుగాక!

కడియము, 22-9-25.

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, శతావధాని."

---

కావ్యతీర్థబిరుదాంకితులును, ఆంధ్రబ్రహ్మాండ పురాణాది గ్రంథకర్తలునగు బ్రహ్మశ్రీ జనమంచి శేషాద్రిశర్మ గారు కడపనుండి యిట్లు వ్రాయుచున్నారు.

ఆర్యవర్యా!

"భవత్ప్రేషిత సత్యావివాహమను శుద్ధాంధ్రనిర్వచన ప్రబంధము బ్రీతిమీఱంగొని యందందుఁ బఠించితిని. పద్యములు పరమహృద్యములు. పాకము శుద్ధాంధ్రమగుట ద్రాక్షాపాకమునుమించి కదళీపాకమునఁ బడినది. శైలి సలక్షణముగ నలరారుచున్నది. కొన్నికొన్ని తావుల నంది తిమ్మన్న

గారి పారిజాతాపహరణపద్యములా యివి యను భ్రమను బుట్టింపక విడువవు. వర్ణనములు శ్రుతికటువులుగాక స్వభావ మునుమించక సొగసుగ నున్నయవి. ద్వితీయాశ్వాసములోని "మగనేతసల్పి పొల్పగు" అను సీసము, దానివెంబడి దగు "సొంపునింపెడి సంకు"అను సీసము చదువునపుడు దేహము పులకరించినది. ఇట్లే అన్ని తావుల నెత్తిచూపుట సరసముగాదు. కాన వదలితి. పద్యకావ్యములన్నఁ దలకంటకించునను మహాత్ముల కేమోకాని యేమాత్రము భాషాసేవ చేసినవారికైనను మీగ్రంథము శిరసావహింపక విడువరానిదని నొక్కి వక్కాణించెదను. ఇట్టి పరమోత్కృష్ట గ్రంథరత్నహారమును భాషాజననికిఁ గానికపెట్టి ధన్యులరైతిరి. "సమానానాముత్తమ శ్లోకోస్తు" అను శ్రుతివాక్యఫలము నొందుదురుగాక యని సత్యముగఁ గోరుచున్నాఁడను. ఎక్కువ స్వారస్యమును గ్రహించి మిక్కుటముగు చమత్కారముగ వ్రాయఁజాలని నేను మీగ్రంథరాజమున కొక్క నమస్కారము చేసి శిరసావహించి నాయాశయము విన్నవించుకొనుచున్నాఁడను. మీ కీ గ్రంథ రత్నము దిగంతవిశ్రాంత సంతత సుయశంబు చేకూర్చి సరస జన శిరోధార్యమై యసమానవిఖ్యాతి నలరారుఁగాక యని నమ్ముచున్నవాఁడను.

కడప,<br>1—10—25.

ఇట్లు విన్నవించు మీవిధేయుఁడు,<br>జనమంచి శేషాద్రిశర్మ."

సుప్రసిద్ధ నిరుద్ధ భారతాది గ్రంథకర్తలగు బ్రహ్మశ్రీ మంగిపూడి వెంకటశర్మగారిటులు వ్రాయుచున్నారు.

"మహాశయా! తాము దయతోఁ బంపిన సత్యావివాహము సంతోషముతో నందుకొని యచ్చుటచ్చుటఁ జదివితిని. అచ్చు తెలుగుపాత్రములు రచించుటయే కష్టము. నిర్వచనముగా రచించుట కష్టతరము. సత్యావివాహము శబ్దాలంకార యుక్తమయ్యును, శైలి మృదుమధురమై యలరారుచు నింత వరకుగల యచ్చతెలుఁగుగ్రంథము లన్నిటికన్న సులభ గ్రాహ్యమై యొప్పుచున్నది. తామింకను ననేక గ్రంథరత్నము లచే నాంధ్రభాషా యోషామణి నలంకరించి యలరించునట్లు సర్వేశ్వరు డనుగ్రహించును గాకయని కోరుచున్నాను.

**18—9—1925** ఇట్లు విన్నవించు,

మం. వెం. శర్మ."

---

విజయాంకసాహసాద్యనేక గ్రంథకర్తయును అష్టావ ధానియు నగు శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దరు జమీందారు గారిట్లు వ్రాయుచున్నారు.

"అయ్యలారా! "సత్యావివాహ" మను నీశుద్ధాంధ్ర నిర్వచనంపు కబ్బంబు నాలుగుగ్రక్కలును మొదటినుండి తుది వరకు నసడ్డసేయక చదివి సంతసిల్లితిని. అచ్చ తెలుఁగని నంతన నదియెుఱుకలబాసయకాఁ నెంచి చదువ విసివి విడుచు నబ్బెసము మనవాండ్రలోఁ బెక్కండ్రకుఁ గలదు. పలయన

మారుమ్మూలలనున్న మాటలతోడను సొంతముగం గూరిచిన కూరుపుమాటల కలయికతోడను బొత్తంబు ఱల్లఁబడి యుండుటచే నెఱుకపడమి లాతివారి సాయంబు కావలసి యుండెడిది. దానంజేసియే దీనిం జేసిన కైసరుడు:

'క॥ తెనుగున జేసినకబ్బము
లినుప నగలటంచు నందు రీసున నిది యా
యినుమైన మేల్మియైనను
బెనుబత్తి నొసంగినాడఁ బెట్టుము తండ్రీ!'

అని నుడివియుండెను. ఇప్పొత్తం బట్టి గట్టిమాటలతో నిండక కమ్మచ్చునం దీసిన బంగరు తీవియంబోలె మొదటి పద్దెము మొదలు తుదిపద్దెము వఱకు నొక్కమాదిరి మాటలకూర్పుతో నొప్పుచున్నది. ఎందును నడక కుంటుపడుచున్నదను పద్దెమే కానరాదయ్యె. ఏ సీసపద్దెముం గాంచిన నేదియో యొక సింగారమందు బొందుపడి యుండెను. వీనికన్నిఁటికిం గతయుఁ దగినదియై యున్నది. ఇం దచ్చటచ్చటఁ బసందు, షోకు, పేక, మున్నగుమాటలు కానవచ్చుచుండిరను దటికిందగిన చవినొసంగు మాటలుగానే నాకుఁ దోఁచుచున్నవి. ఇట్టి కబ్బంబులు పెక్కులొనరించి వీరు మననాటి పచ్చతెనుంగు బాస రెక్కొన సేయుదురుగాక యని మిక్కిలి గోరుచు వీరికిం గడలేని బిరుదుకిడ వేల్పుపెద్దం దద్దయు వేఁడుచున్నాఁడను.

ఏలూరు,
20—9—25.

ఇట్లు విధేయుఁడు,
రాజా. యం. భుజంగరావు."

పిఠాపురమునుండి సుప్రసిద్ధకవియగు ఉమర్ ఆలీషా కవిగారిట్లు వ్రాయుచున్నారు.

"తే॥ గీ॥ జంగమానుమయ్య సత్కవి సత్యపెండ్లి
కథను రచియించి యాంధ్రలోకమునఁ జెల్లు
భాసకెంతయు వన్నెయువాసిఁ దెచ్చె
నిచ్చలు చదివి కోవిదుల్ మెచ్చునట్లు.

చం॥ సురుచిరభావసంపదలుసొంపులు నింపుదెలుంగుబాసకుఁ
మెఱుఁగులు దెచ్చువర్ణనలు మేలగుశైలి రసప్రపూర్ణమై
పరగు కథాచమత్కృతి ప్రభావము నచ్చునఁబోసినట్లు సుం
దరతరమైవెలార్చును సతంబును సత్యవివాహ కావ్యముఁ.

పిఠాపురము,
19—9—25.

ఇట్లు,
ఉమర్ ఆలీషా."

---

శ్రీ శ్రీపిఠాపుర మహారాజావారి యాస్థాన విద్వత్కవులును, శతావధానులు నగు ఓలేటి వేంకటరామ శాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు.

"అయ్యా, మీరనిపిన కబ్బము (సత్యావివాహము) చేరినది. అందందుఁ జదివిచూచితిని. అచ్చతెలుఁగుంగూర్పుతయందు మీరొనర్చిన యలవునకు మిగుల నలరితిని. పద్యములు ముద్దుగనే యున్నవి. కాని మీరీకబ్బము కూర్పన నెల్లయెడలఁ దొల్లింటి తెరువుల బట్టి యరిగియు నన్నిచోటుల నజూనున్నను గొన్నితావుల బండిఱాలను విడిచివైచుటకు గతం బెఱుక పడదయ్యె.

ఓలేటి వేంకటరామశాస్త్రి."

---

అవధానకంఠీరవేత్యాది బిరుదాంకితులును శతావధానులు నగు బ్రహ్మశ్రీ ప్రతాప వేంకటేశ్వరకవిగారిట్లు వ్రాయుచున్నారు.

చం॥ జిలిబిలిపల్కులన్ సుకవిశేఖరులెవ్విధి పూర్వమల్లి ర
ట్టులె రసవంతమౌగతిఁ గడుంగడు హృద్యముగాఁగ సత్స్ఫురన్
వెలుఁగున సత్యవెండిలి సుధీనరులెల్లరుమెచ్చ వ్రాసి యాం
ధ్రుల కుపకారమున్ సలుపనోపె హనుమ్మయప్రాజ్ఞనందనా.

ఉ॥ దంపుడుపాటఁగాఁ గుకవితండము నిత్యము పెక్కుపొత్తముల్
పొంపెరివో రచింప ఫలమున్ సమకూరునె యాంధ్రికిన్ సుధీ
సంపదఁగూర్పఁగాఁబడిన సత్యవివాహమె చాలు నారయన్
గంపెడుగుల్లకాల్ గలుగుకన్న సురత్నమొకండు చాలదే.

బెజవాడ, ఇట్లు విధేయుడు,

25-10-25. ప్రతాప వేంకటేశ్వరకవి.

---

ఉ॥ అచ్చపుఁదేనెసోన ననయంబును వీనులవిందు సేయుచున్
హెచ్చిన మంచిపోకడల నెంతయుఁ గబ్బములల్లువాండ్ర పె
న్మెచ్చుల నొందఁజాలియును మేటిగొనమ్ముల కిక్కయైన మీ
యచ్చ తెలుంగుకబ్బము రకచ్ఛురువున్ మతికెంతొ సమ్మదించితిన్.

ఉ॥ అచ్చతెలుంగుబాసయనయన్ గడు నొద్దికయందుఁ బద్దెముల్
మచ్చున కల్లగానగును, మూనుగ నింతటి పెద్దకబ్బమున్
నచ్చెడుమాడ్కి వ్రాయనగు నా కడుదిట్టతనమ్ము లేక, యా
లచ్చిమగండు పేర్మిదొరలన్ గయితన్ బెనుముంబొనర్చుతన్.

గుడివాడ, ఇట్లు,

26-10-25. జంధ్యాల శివన్న శాస్త్రి.

శ్రీ ర స్తు.

మ. రా. రా. శ్రీ జవ్వాజి వీరయ్యజమీందారు గారిం
గూర్చిన బహూకృతి.

# పంచరత్నములు

సీ॥ ప్రథితమైతగు నిజాం ♦ రాష్ట్రమందుఁ దెలంగు
నిర్మలాంచితపూత ♦ నీర వైర,
తత్సరిత్పశ్చిమ ♦ తటమునరాజిల్లు
నెల్లూరు నాఁగ పే ♦ రెనయునూరు
గణుతిగాఁ జెదరందు ♦ గాంభీర్యసచ్ఛౌర్య
కలితులై తగువారు ♦ కమ్మవారు
వారలం దజేలో జ ♦ వాజి నర్సయగారి
సుతుఁడు ప్రఖ్యాతధీ♦యుతుఁడు హితుఁడు

గీ॥ వీరయాభిధధర్మసం ♦ చారుఁడమరు
రంగయాభిఖ్య వేంకట ♦ రామయాఖ్య
సోదరులు భీమపార్థుల ♦ ట్లాదరమునఁ
గొలువ సత్యావిభుఁడు వీరి ♦ నెలమిఁ బ్రోచు.

శా॥ కంబై యాదిమభిక్షుపాదకటకాం♦కంబై సముద్యన్మృగాం
కంబై పీత సుధాపయోధిగత పం♦కంబై హసత్పుండరీ
కంబై స్వచ్ఛజల ప్రపూరిత తటా♦కంబై చలద్దేవలో
కంబై యొప్పు జవాజి వీరయ యశో♦కంబీత్రిలోకంబులన్.

ఉ॥ ఒక్కటజర్మ మొందిమరి ♦ యొక్కటమాంసమునొందియింక వే
ఱొక్కట నెమ్ములొందితగ ♦ నొక్కటఁ బ్రాణములొందిపుట్టితా
నొక్కటఁ బాలనున్ ఫలము ♦ లొక్కటఁ గైకొనెఁ భొత్తుబిడ్డడే
దిక్కనబోవునర్థియని ♦ తీసి భరించితి వీరయాహ్వయా!

చ॥ అడిగినదిచ్చునో మొగము ♦ నల్లనవాల్చునొ కొంతయిచ్చిన
న్నిడుమల బెట్టునోయనుచు ♦ నెవ్వనివేడఁగ బుద్ధిపోక నే
దడఁబడుచుండఁగావ్యముప్ర ♦ ధాజననీయకముద్రణవ్యయం
బిడియెదనేనటంచను ప ♦ రేంగితవేదిని నిన్ నుతించెదన్.

సీ॥ ఎందాక నిభముహా ♦ హీనకూర్మవరాహ
వాహనులై యద్ధాత్రి ♦ వరలుచుండు
నెందాక దిననాయ ♦ కేందుతారాయుక్త
నభ్రమండలముఁ జె ♦ న్నారుచుండు
నెందాక రజితాద్రి ♦ హిమరుక్కిరుటుండు
గిరిజాసమేతుఁడై ♦ పరగుచుండు
నెందాకఁ గమలాక్షుఁ ♦ డిందిరాంగనతో సు
ధాబ్ధివీచికల నుయ్యాల లూగు
గీ॥ నెలమినందాకఁ గవితయన్ ♦ దలిరుఁబోణి
నీయశోగానమును జేయ ♦ నెగడుమయ్య
కూర్మకులచంద్ర దాతృతా ♦ గుణబలీంద్ర
సారగుణధుర్య జవ్వాజి ♦ వీరయార్య!

ఇట్లు విధేయుడు,

అష్టావధాని, జంగా హనుమయ్యచౌదరి,

వీరులపాడు.

శ్రీరస్తు.

# శుద్ధాంధ్ర నిర్వచన

# సత్యా వివాహము.

## ప్రథమాశ్వాసము.

చ॥ సిరియునునీలయుఁ బుడమి చేరి కదుఁ దమిహాజ్జలొత్తి క
ప్పురవిడెమిచ్చి వీవనల బుత్తడిగాజులు గల్లుగల్లనఁ
గరమరుదార వీవ బెనుగారవ మొప్పగ బుజ్జగించుచుఁ
బెరిమనుగోర్కులఁ దనుపు వెన్నుడు మాకిడుగాత సాయముల్

సీ॥ చిలువ బెట్టినవాడు జిలువ మెట్టినవాడు
దయ్యంబుమగడునై తనరుచుండ
దమ్మిగొట్టినవాడు దమ్మిబుట్టినవాడు
సైదోడు గొడుకునై జానుమీర
బుడమిబట్టినవాడు బుడమిజుట్టినవాడు
సెజ్జయు దండ్రియై చెన్నుమిగుల
వేలుపుఁ మూకయు వేలుపుఁ వాకయు
బంటులై పట్టియై పరగుచుండ

నెవ్వాలనువఱిచ్చి కోరినబువ్వ నిచ్చి
చివ్వాలనుబుచ్చి పున్నెముల్ వఱివ్వి తెచ్చి
యెవ్వరికి గల్మినిచ్చి మన్నించులచ్చి
ఆవ్వనువచ్చి మాయింట మెచ్చు మెచ్చి.

శా॥ వెన్నుండమ్ముగ మేల్మిగట్టువిలుగా బెన్నాపతే డల్లెగా
మన్నుం జేడియ తేరుగా దొలినుడుల్ ప్రాస్వట్టుగుఱ్ఱాలుగా
జెన్నారంబొనరించి జోదుశయివాసిన్ మూడుపో ర్లేర్చి పెం
పెన్నంగా జగమేలుమేటి యిడలేడే మావమేల్లన్నియున్.

సీ॥ పాపరాతోడపులు భస్సుభస్సుమనంగ
లెస్సయాతత్తడి బుస్సుమనగ
పుదురక్కపేరులు రుటరుటలాడంగ
దాల్చినతోల్తటాతటయనంగ
బొమ్మదేవరతలల్ బొగ్గుబొగ్గురనంగ
చేతిలేడియు చెంగుచెంగుమనగ
కొమ్మయెక్కడితేజి గోండుఱిగోండుఱిమనంగ
కెవలికుఱ్ఱండు ఘీఘీయనంగ

నప్పటప్పటికులికెడు నొప్పులాడి
కౌగిలింతలకలరుచు గరము బెరిమ
తోడ నోదార్చు జేడు బల్ వేడుకలర
నిచ్చుగావుత మాకోర్కెలిచ్చు మెచ్చి.

గీ॥ పెద్దపొట్టవాని జేర్మిగాంచినదాని
మొదలిదాని గోర్కెలాదవుదాని

మించుగొండపట్టి మనుచుమీఁ దని పట్టి
గొలుచువాఁడ నెపుడు వలచువాఁడ.

ఉ॥ బంగరుబొజ్జవాఁడు గడుబాళిజగంబుల గన్నవాఁడు బ
ల్కుంగనియైనవాఁడునుడికుల్కుమిటారిమగండు గొల్చువా
రిం గడుబ్రోచువాఁడు బలిరేయన జెన్నగువాఁడు బత్రికిన్
లొంగెడువాఁడు నాకయితలో దొసగుల్పడకుండజేయుతన్

సీ॥ తెలిదమ్మివిరియె క్రొంవళుకుసింగపుబిట
యరిదిరాయంచ యింపైన తేజి
రతనాలగనిబోలు రతితోడికోడలు
నలరుకల్మెలబోటి యనుగుటత్త
యింపారుచిల్క చెంగ్వింపుసంగడికత్తె
తుంటవిల్దాల్పు ముద్దులమఱంది
సింగారపుంబువ్వు చిన్నిజేజేబువ్వు
బంగారుకిన్నెర పలుకుదోడు

గొనబుకైతయు బాటయుగుబ్బచనులు
విద్దెలన్నియు మేనుగా వెలయుమగువ
నలువప్రియాలు కనికరంబలరుచూడ్కి
నిండువేడుక నామీఁద నెరపుగాక.

సీ॥ వలిగట్టుమిన్న యెవ్వానిమన్మండని
తొడలపైజేర్చి ముద్దిడుసతంబు
ఱంకతాల్పుటెమేని చిలుచెయ్యులనుగాంచి
యుబ్బితబ్బిబ్బగుచుండు నెపుడు

గుట్టరాచూలేని కోర్కులునిండార
గట్టింతయుండ్రిముల్ కడగిచేయు
తబిసితేడెవనితో దవిలిపల్కుచుబోవ
సన్నిపాత్రములనింపార వ్రాసె

కందునకు దోడబుట్టి చెన్నందు జెట్టి
యితపులకుబాదు నెలుకపై నెక్కుజోదు
పున్నెముపంట గొనముల బూనుదంట
యెవ్వడవ్వానకయ్య నే నెంతు మదిని.

గీ॥ మొదల రామునికత బొత్తముగనొనర్చి
కైసరులకందరికి దారి గనుపరచిన
కలుగుకాన్పునిరాబారి గట్టితనము
నెవదలంచెద గడుబత్తి గుదురుపరచి.

ఉ॥ మున్ను తెలుంగుకబ్బములు బొల్పుగ జేసిపొగడ్తగన్న య
నన్నయభట్టు దిక్కనను నాచనసోముని రంగనాథు బో
తన్నను రామభూషణుని నచ్చతెలుంగునుగూర్చినట్టి తె
ల్గన్నను దిమ్మనన్ దలతు నందము కైతను జిందువందగ౯

సీ॥ రెండుబాసల గైత గొండాడజెప్పిన
తిరుపతి వేంకటేశ్వరుల మెచ్చి
చులకనౌక్రొందారి బలు పొత్తములుజేయు
వీరేశలింగము సారెవలచి
తెనుగురామాయణంబును నేర్పుమైగూర్చు
వావిలికొలను సుబ్రాప్పనెంచి.

బ్రహ్మాండము తెనుంగుబాస గావించిన
జనిమంచి శేషాద్రి శర్మ కెరగి

శబ్దరత్నాకరము జేయు జాణగొల్చి
త్రిపురనేని రామస్వామి దిట్టబొగడి
మరియు తక్కినయట్టి కైసరులవేడు
వాడ బాసకు మేల్సేయువారలగుట.

గీ॥ చిలువసామికైన దలవంపుగలిగించు
పలుకులందు దేనె జిలుకుచుండు
వాని నాజ్ఞ వడలి వైకుంఠశాస్త్రిని
నామదింగుదుర్తు ననువుమీర.

సీ॥ ఎటకేనిబోయి నేనించుక సేపున్న
నరయు జుట్టాలయిండ్లన్ని దిరిగి
చిన్నతనంబుచే జెడువెచ్చ మొనరింప
వలదని చెప్పు నవ్వారిగాగ
గూళలతోగూడుకొని దోసములొనర్ప
వినజెప్పెజెప్పించె విసిగిగొణిగె
పెరుగునెయ్యంబప్పు వరిబువ్వతో బెంచె
బిట్టుసన్నపు సేలు గట్టనిచ్చె

నిట్టిమాతల్లి లక్ష్మమ్మ నితవుమీరు
దట్టపుగొనంబుగల్గు మాతండ్రియైన
శేషయనుగొల్చి బత్తితో జెలగి మొ్రక్క
లిడుదు వారల యప్పులో బడకయుండ.

క॥ అనివేల్పుల వేల్పులకీ
డనదగువారలను గొల్చి యల వంగడమున్
వినుపింతు గూర్మితోడన్
వినుడని వినువారి మొదల వేడ్కొని వేడ్కన్

కవివంశానుక్రమణిక.

గీ॥ ఇల తెలుగుసీమ బెజవాడ గలదు దాని
కెంచ బడమరగా నిర్వదేనుమైళ్ల
నుండు వీరులపాడన నొప్పుపల్లె
యందు గలిగిన కోలముల నరసిచూడ.

సీ॥ తెంపును బెంపు రాణింప జాగముగల్గి
యెమ్మెనొప్పెడువారు కమ్మవారు
క్రిమ్మహుమ్మనుచు బింకమ్ము జూపెడివారి
గ్రమ్మగల్గినవారు కమ్మవారు
బూతులాడుట సత్రిజాతరల్ సేయుట
కలనెరుంగనివారు కమ్మవారు
మగువలు మగవాండ్రు తగుపాటుచదివి చ
క్కగబల్కగలవారు కమ్మవారు
కంతుని బెడంగుగలవారు కమ్మవారు
కచ్చిరీని జంకనివారు కమ్మవారు
కబ్బములుచెప్పగలవారు కమ్మవారు
కడిది నాజూకు గలవారు కమ్మవారు.

క॥ రంగుగ నాపెన్నమ్మల
వంగడమున మిగుల వాసి వన్నె జెలంగన్

# ప్రథమాశ్వాసము

జంగావా రలరుదు రు
ప్పొంగి జగంబెల్ల యసము పొరలుచునుండన్

క॥ ఆకోలమునందు గలిగెన్
రాకోలమునబుట్టినట్టి రాముని బోలెన్
దేకువగల్గినవాడై
శ్రీకృష్ణయ జగముఁద్దిరేయని పొగడన్.

సీ॥ చనుబాఁత్రాసంగు నాతిని గూలిచినటొంపు
గొల్లచెల్వలఁ గూడికొన్న కంపు
బలుజరాసంధుదాడులకు బారినచొప్పు
చెలులచీరలను దొంగిలినతప్పు
కదుపుల నడవిలోఁగలయఁగాచిన నెవ్వ
మేనత్తతోఁ గూడి మెలగురవ్వ
యొరులకుండలలోని పెరుగుదాఁగివినరట్టు
చలిదిబువ్వలు దినవలయునట్టు

వీడుకొనియెను కృష్ణుండు వేడ్కమీర
నెసకమెసగెడు గొనములకెల్ల నెల్ల
అసదులకుపెట్టు యసములకాటపట్టు
నైనకృష్ణయ్య నా బువియందుబుట్టె.

క॥ మెప్పుగ నాతడు కాంచెను
గొప్పగొనంబులుగలట్టి కొడుకున్ బుదుల
ప్పప్పా యెంతటి వాడను
నప్పయబున్నెములతిట్ట నను వగుదిట్టన్.

క॥ చెలువగు గొడుకు లతనికిన్
జెలగిరి సుబ్బయ్య మరియు శేషయ నాగ
య్యలు నాగ ముగ్గురు తొలిప
ల్కులు మూడును మున్ను నట్లకుం గల్గినటుల్.

క॥ వడముడివలె సత్తువయును
విడిముడియును గల్గి యశము వెదజల్లితగన్
పుడుకున్ ప్రమానన చాగం
బడరన్ సుబ్బయ్య జగము లారాయనగన్.

గీ॥ అందు నాగయ్యగాంచె సంగయ్య వెంక
టప్పయలు నాగ దగువారినొప్పు మిగుల
సీగి బత్తి పెరిమలకు నిమ్మలనగ
నుల్లసిలిమానికములు నాజెల్లువారి.

మ॥ అల శేషయ్యదనర్చె బున్నెముల పోడ్వైనెమ్మదిన్ గల్గియెం
దలుకన్ మాట యెరుంగకే కలిమికింపొ చాగమున్ దెంపున
న్నలమన్ మారటలచ్చినా దనరు లక్ష్మమ్మన్ గడుం జేర్మి జెం
డిలియై జానకిలక్ష్మి నర్సమల నెంతే చాయమూంబన్ గనెన్.

క॥ అమ్మప్పర నెలతలకున్
దమ్ముడ హనుమయ్య యనగ దనరినవాడున్
గమ్మని తెలుగున బలు క
బ్బమ్ములు నుడివితిని లేత పరువములోనన్.

గీ॥ తెలగనయు దిమ్మనయు నచ్చతెలుగుగూర్చి
గొప్పతనమొందిరని నేను గూర్చుటరయ

కడలి దాఁటిన యనుమని గాంచి యొక్క
కోఁతియును దాఁకి పడినట్టి రీతిగాదె.

క॥ చెలువుఁడు కృష్ణుఁడు తలఁపన్
చెలియా కన్గొనఁగ సత్య జిలిబిలి తెలుగుం
బలుకులు కూర్చెదునవి బ
త్తులకున్ జదువులకు నెలమిదోఁపదె యిందున్.

గీ॥ సత్య పెండ్లినిపుడు చక్కనచ్చు తెనుంగు
బాసతోఁడ నేను బల్కువాడ
గాన దీని ముత్తిగాంచంగ మదిఁగోరి
యింపుమీర వినుతు నెవని కనిన.

క॥ అనదలఁ గాచెడి వానికి
మొనగానికి గొల్లబోంట్ల ముద్దుల మురిపిం
చినవానికి జగములయం
దెనయెవ్వఁడు లేని వాని కీఁడు చెలికిన్.

క॥ దంటయయి నల్వగు బ్రిడ్డప
నంటుల దన పొట్టయందునన్ జేర్చిన యా
తుంటవిల్తుతండ్రికి గడ
కంటన్ గనికరము గురియు కరివేల్పునకున్.

క॥ మఱ్ఱాకుమీఁదబండిన
కుఱ్ఱనికిన్ వేల్పులెల్లఁగొలువఁదగు నా
కఱ్ఱిచెలికాని కొజ్జకు
గుఱ్ఱలబ్రతికించి యిచ్చుగొనములగనికిన్.

క. పాలకడలి బాముపయిఁ
జాలగ నిదురించునట్టి జగజెట్టికి మిన్
జాలడుగు దమ్మిబుట్టిన
పోలుపగారాని పున్నెపుం బ్రోవునకున్

క॥ పక్కలరాయని దమితో
నెక్కసజీరునకు లచ్చి యిల్లాలుగ బెం
పెక్కిన గేస్తున కుదుటున్
రక్కసి కూటువుల జెండు ఱేరాజునకున్.

కథాప్రారంభము.

గీ॥ కాన్కగా నే నొనర్చెడి కతకు మొదలు
దెట్టులనిన నిరాబాకిదిట్ట లంద
రొక్కచోగూడి కతకానిచక్కి జూచి
పెరిమ బత్తియు దవ్వులు ముప్పిరిగొనంగ.

క॥ ఇట్టనిరి సత్య నెటజే
పట్టెను వెన్నుండు దానివా రెవరు కొలం
బెట్టిది ప్రోవిలెయ్యదియో
గట్టిగ మాకెరుగ జెప్పు కతవరుస మెయిన్.

గీ॥ వింతమైనయట్టి వెన్ను నికథలన్ని
విసుగురాదుసూవె విన్న కొలది
కప్పురంపు బెట్టె విప్పినరీతిగా
మెప్పులుప్పతిల్లు ముప్పుదప్పు.

గీ॥ అనిన నతడు పరాశరుం డనెడు తపసి
కొడుకుమాజ్జల నెదలోన గుదురుపరచి

వెన్ను నిపలంచి ముక్కంటికెన్ని వేడి
వెలుగునకు మ్రొక్కి యిట్లని పలుకదొడఁగె.

చ॥ పుడమి నెలంతకుత్తుకను బొల్పగు ముత్తెపు జేరులోన నే
పడ రెడు మేరువో యనగ నారయము త్తిడుప్రోళ్ళయందు జే
ర్వడసియు నాకసంబలము పైడి హొరంగు దురంగలించు క
ట్టడముల చేత నింపెసగుటఁ దగు ద్వారక జెప్ప నెంతయుఁ

సీ॥ పూవులా ముత్యాల కోవలా రతనాల
ప్రోవులా యేవాడ బొల్పసంగు
తేరులా వెలిమావు బారులా పెనురాచ
దారులా కడుజేరు సౌరు నెరపు
జెట్టులా బంగారు కొట్టులా మగరాల
చట్టులా వట్టు లే దెట్టుగన్న
జింకలా చిల్క గోర్వంకలా పన్నీటి
చింకలా యేవంక జెలువుసూపు

తేటులా ముద్దుకోయిలపాటలా చో
కాటమై వెల్గు పూవులతోటలందు
కోటలా పేటలా కడువాటమౌట
వీటిగోటెన్న మిన్న నిన్వీటికన్న.

సీ॥ కోటచుట్టు నగడ్త లోటుపాటును లేక
పాటిల్లు పాల మున్నీటి దెగడి
అంది చందురుని కందంద జేయగ బోంట్లు
కెందు వీఁగు మేడ బింద మొప్పు

నిన్న మొన్నటిచిన్న గున్న యేనుగు వెన్ను
దన్ను మిన్నేటి పొంగమ్ముఁబ్బ
తలపుతో నుదుటు జంకెలతోడ నలికరు
నలితో జఁ ముసల్పు వాయసములు

తీవలో ముత్తెకోకిలలో తియ్యగున్న
మావులో తమ్మి బావులఁ తీపులేమ
నా వెలుగుచున్న యాటల నాతినిన్న
గములు పొలుపందు నందు సింగార మూర.

మ॥ తొలిపల్కుల్ నలువొందగా జడిని తొడ్తో తెల్గుతో సంతరి
బొలుపొనర్చరిగింతు రప్పడమి వేల్పుల్ వారలఁ జెప్ప
నలువన్ వేలుపుటొజ్జ బెంజలువ నెన్నం బోలునే సాటిగా
దలఁపంగా ముదివాండ్రు పల్కుగమిలో దార్ఘ్య సగాసం

క॥ మెచ్చురు రాచకొలంబును
వచ్చిన గొడ్డంటిజోదు వడి మీరెడు నా
చిచ్చరకంటిని నైనను
దచ్చనలాడెదరు పుడమిదాలుపు లచటన్.

ఉ॥ అక్కట నేస్తకాడు జగమంతట విచ్చము నెత్తుచుండగా
రొక్కపు జేడు వద్దనడు రోవెలదింబలె నెంతగూర్చినన్
గక్కసమైన యాబ్రతుకు కాల్పనొకో యని యీసడింతు,
పెక్కిన జేరసారములు నీగియు సొమ్ము సుగల్గకోమటు

గీ. అడుగుపుట్టువు లచట జెన్నారుచుండ్రు
గింజయును డబ్బు తమచేతి క్రింద చాల్పు

పాత్రరఁ నిండ నుండగా జీతగాండ్రు
మన్పి చుట్టాల కితవుల కనిపి తనిపి.

సీ॥ ఆ రెండునన చెంగ్ల కీరెంటికిని జేర
మేమి తేడాయేబు యెమ్మెలాడి
యీ రెంటిపై వ్రేయు మా రెండు తమ్ముల
బట్టిన గండు కావలయునెవ్వ
నాకంత జెప్పెడినో కాని వహ్వారే
ముద్దులూరెడిసుమీ పువ్వుబోణి
యెంతలాడగనేల పుంతజొచ్చిన వెన్క
నెదదగుల్కొనువాని నదిమియడుగు

గీ॥ మనుచు నీరీతిపూలమ్మ నన్ని కడల
నెలతుకలతోడ నవ్వుచు నిందుజవ్వ
నంపు నెరజాణలాడు చెల్వంపుబల్కు
లింపులనునింపు వినువారి కెప్పుడందు.

చ॥ వెలవెలబారునట్టితరి వెల్లిదరిం దగు పువ్వుదోటలఁ
మెలగినపిల్లగాలి యటమేసినతావుల నెల్ల వీటి క్రొం
దళుకు పసిండిమేడల యదాయదనై నిదురించునట్టి రా
చెలియల మోములందునిచి చెచ్చెర మేల్కొన జేయునచ్చటఁ

చ॥ చదివినవారియిండ్లను వసారల గట్టిన పంజరంబులఁ
బొదలెడు పెంపుడుంజిలుక బోదలు జెప్పెడి నైతలోచవుల్
మదిదనియింప వేరికి బలా తొలిపల్కులహజ్జ లెట్టులఁ
జదువనేరింగెనో కయితజాలెటు లబ్బెసమయ్యెనో కదా.

క॥ ఆపీటికిగా పై తో
డ్తో వేల్పుంజాల్పునల్ప దోడ్పడుపాశ్రిపై
పాశ్రివేల్పుంగవిరాపై
యావెన్నుండొప్పు బత్తి కంపెదుతోపై.

సీ॥ ఒకవంక బలుడు సాత్యకి బరామరిసింప
నొకకేశ్రివ గదసాంబులొదిగియుండ
నొకచాయ దనచుట్ట లుబ్బుమీరగగొల్వ
నొకతట్టువెలవెలందుకలు బాడ
నొకదెస కైసరు లూని కబ్బముజెప్ప
నొకజాడ పెనుప్రోఢ లుబ్బియాడ
నొకప్రక్క జెట్టీలు హునరు దెబ్బలుజూప
నొకట మంతురులేమొ యుగ్గడింప
నెల్లరికి నింపొసంగుచు నితనికంటె
కొలువనగువాడు పెరవాడు గలుగడెందు
ననుచు గొండాడ నాకల్మి యన్ను గూడి
జగము గాపాడుచుండు నాసొగసుకాడు.

సీ॥ కలికరిగాడు దగ్గఱజేరువారల
కురక కఱవు దీర నొసగుగాని
పిఱికితనము లేదు బిరుదుకక్కసిజెట్ల
విఱిచి నేలకుబట్టి చఱచుగాని
మొఱకుతురకగాడు విఱివియా చుఱుకుతో
నెరపల్కు లెత్తరిజరుపుగాని
మొఱగినవారల మఱచి పోవదు పరా
మరికచే మురువు గన్పరచు గాని

మురియఁజేయు బదాఱువేలగరిత లున్న
యిరవులం దరమరలేక సరసత బెరిమ
నరుముకొని మెరసెడి కనికరముతోడ
గానములకునెల్ల నెల్లయై తనరు నతఁడు.

క॥ జగములనన్నిటి నేలెడి
మగవాఁ డష్టోటి గోప మనియెడివారిన్
వగపున్ సెవ్వయును రవ్వయు
తగులాటము లోటుపాటు దగులునె యెందున్.

క॥ అచ్చట సత్రాజిత్తను
పొచ్చెము పొకయింతలేని పుణ్యపుగని పే
రెచ్చగ గాపురముండున్
మచ్చింతయు లేక రాచమరియాదలలోన్.

చ॥ పెరిమను జవ్వనంబునను పెండిలియైన నెలంతయుం దతం
డరుదుగఁగాంచె గూతునునయారెయటంచునొరుల్ కరంబున
బ్బురపడి చూచు చక్కదనము న్గొనము న్గలదాని నెందునున్
సరిగనరానిదాని బువి సత్యయనన్ జెలువొందు బిత్తరిన్.

వ॥ తిరమగు క్రొమ్మెఱుంగుఁగడి దేరినమాటలు నేర్చుపల్కు బం
గరునునుకీలుబొమ్మ యొడికంబగు మేన్గల పూవుదీవ యొ
త్తరి పసవగ్గిపోని వెలిదామరపూవుల చెండు సానపై
నొరసినమానికంబు చెలియొప్పుల నేమని విప్పిచెప్పుదున్.

క॥ అమ్మగువ తండ్రి యెప్పుడు
నిమ్మన కదనునకువచ్చు నెల్లరకున్ బో

నమ్మొసగి తమ్ములమ్మిడి
నెమ్మదితో గొల్చువారి నెలవులకనుపున్.

సీ॥ కొమ్ములగాంచిన గుమ్మనేమోయని
జడుపుగల్గించును పుడుకుదోడుకు
కావలివాండ్రిట బోవనీయరుగాన
వితయాదలంపగా వేల్పుజెట్టు
పిసినిగొట్టులయుండ్ల వెస నంటుకొనియుంట
జెందరా దెవ్వారు సిరివెలంది
జేజేల తేని బాసియయుండ పటుగాన
దూరమేనిక్కిని జేజేరతనము

నీతడే వేల్పురా మొదవీగిచెట్టు
నితడె మాపాలిటికి సిరి యీగిరతన
మనుచు పుడమినిగల బీద లలముకొనగ
దనరు సత్రాజితుండు నిద్ధా యశమున.

క॥ ఈరీతి నుండగా వన
చేరొక్కండేమిలేక చెల్గిన నతడె
వ్వారిని మన్ననసేయగ
నేరక నివ్వటీలు నెవ్వ నెవ్వగదోపన్.

గీ॥ తలచె నిట్లు మదిని కలవానిచెడుచెయ్వు
లైన తెలివిగలవిద్యు తనరుప్ప
లేనివాడుపుణమి లేనివాడనుమాట
నిచ్చునెంచి చూడ నిచ్చలంబు.

చ॥ కావున తమ్మికొమ్మ చెలికానిని గూరిచి కొల్చి తక్కువై
పోవనిమేటిసొమ్ముగని బొందెదగాక యటంచు నెంచి యా
లావరిచానకున్ మురువులన్ మురిపించెదు ముద్దుబిడ్డకున్
దీవనలిచ్చి యిల్లవలె తెంపును బెంపువలంపు నింపగన్.

గీ॥ కవలి చనిచని గండుతుమ్మెదలు బొదలి
రొదలు జేసెడి చలువపూపొదలుగలిగి
మడికి నింపొసగించు గమ్మనగు తావి
రా నిరాబాధలుండెడి కోనలోన:

సీ॥ మువ్వన్నె మేకముల ముత్తైదువలపిండు
పసులదూడలకు పాలొసగుచుండ
జవ్వాజిపిల్లుల పువ్వుబోడులు కూర్మి
నెలుకకూటువులతో నెలమినాడ
మెకపురేడులపిల్ల లెకసక్కెములతోడ
జింకబోదలగూడి చెలిమిజేయ
తోడేళ్ళగుంపు సంతోసంబు గనికరం
బెనయంగ మేకల ననగిపెనగ

పులుగురేడులు పాములు గలసి మెలసి
తద్దయును గారవంబున దనరుచుండు
తబిసియిరవౌకదాని సత్రాజితుండు
గాంచి యిది మంచిచోటని యెంచె నెడద.

చ॥ వెసనటనిల్చి పూన్కిసరవింగన నొక్కట గొల్చుచుండె నా
కసమున వెల్గుమానికముగా రొక్కనుచీకటిపీల్పు మ్రొక్కినన్

చ॥ కావున తమ్మికొమ్మ చెలికానిని గూరిచి కొల్చి తక్కువై
పోవని మేటిసొమ్ము గని బొందెదగాక యటంచు నెంచి యా
లావరిచానకున్ మురువులన్ పురిపించెడు ముద్దుబిడ్డకున్
దీవనలిచ్చి యిల్లవలె తెంపును బెంపు వలంపు నింపగన్.

గీ॥ కవలి చనిచని గండుతుమ్మెదలు బొదలి
రొదలు జేసెడి చలువపూపొదలు గలిగి
మడికి నింపొదవించు గమ్మనగు తావి
రా నిరాబారులుండెడి కోనలోన.

సీ॥ ముద్దాస్నె మేకముల ముత్తైదువలపిండు
పసులదూడలకు పాలొసగుచుండ
జవ్వాజిపిల్లుల పువ్వుబోడులు కూర్మి
నెలుకకూటువులతో నెలమినాడ
మెకపురేడుల పిల్ల లేకసక్కెములతోడ
జింకబోదలగూడి చెలిమిజేయ
తోడేళ్ళగుంపు సంతోసంబు గనికరం
బెనయంగ మేకల ననగి పెనగ

పులుగురేడులు పాములు గలసి మెలసి
తద్దయును గారవంబున దనరుచుండు
తబిసియిరవౌకదాని సత్రాజితుండు
గాంచి యిది మంచిచోటని యెంచె నెడద.

చ॥ వెస నటనిల్చి పూన్కి సరవింగన నొక్కట గొల్చుచుండె నా
కసమున వెల్గుమానికము గార్కొనుచీకటిపీల్చు మ్రొక్కినన్

వేయిచేతులుగల్గి వెల్గుచుండు నెవాడు
ఎవ్వాడు బలుకోర్కె లిచ్చువాడు
ముక్కంటివలపలిచక్కికన్నెవ్వాడు
యెవ్వాడుసోకుల నేర్చువాడు

పండుగుల బాముచే బట్టుబడెడువాడు
నరయ తొలిపల్కులకు బెట్టిదైనవాడు
సుకము లందరి కీయగా జూచువాడు
ఎవ్వ డవ్వాడు నాకోర్కెలిచ్చుగాక.

గీ॥ పగలుగావించువాడు సోకుగమిసూడు
దొసగు చీకటివేటాడు దొడ్డరేడు
నన్నుమన్నించు కోరికలన్నినించు
ననుచు పలువుంతలను వేడుకొనినయంత.

గీ॥ తమ్మిచెలిసంగడీడు సత్రాజితునకు
కనికరమున శమంతకంబనెడు గొప్ప
మానికము నింతవెలయనరాని దాని
దీసికొని వచ్చి చూపి యీతీరుపలికె.

గీ॥ దొరక దియ్యది జేజేలదొరకునైన
కడలియల్లునికైన ముక్కంటికైన
గట్లనిల-చిల్వరాతలకట్లయందు
బుట్ట దిది యున్న సెవ్వయువట్టు లేదు.

సీ॥ ఇదియున్నవారల కిచ్చుబంగారంపు
నాడెముల్ రోజుకు నాల్గువుట్లు

ఇదియున్నవారల కిచ్చు సుకంబుల
వ్యారిగా వారల వారలకును
ఇదియున్నవారల కిచ్చు యసంబుల
పిండు విన్మను చుక్క లుండుపకు
ఇవియున్నవారల కిచ్చును బిడ్డల
మనుషుల నిక జాలు ననెడుపకు

పోసగ దలదాల్చి యోలగంబునకు జనిన
మంచిచెడుగుల నేరి చూపించి తగిన
దారినడిపించు దొసగు లెంతయును నడచు
దీని కెనగాదు వేల్పురాపూనికంబు.

క॥ ఇది తలదాల్చిన నాతడు
గదుముక్ జీకటులగుంపు గాల్కొను వాసిక్
బదితలలవాని బలగము
పది తేరులవానిపట్టి పడగొట్టినటుల్.

సీ॥ ఒకటవాకిలియంచు నొప్పైనగోడ కెం
తయు మోము నొవ్వగా జూచుచుందు
రొకవంక పెద్దనీటి కొలంకుపని చెయించి
బట్టపై జెక్కికొల్మెట్టు చూచుందు
రొకచోట గద్దెయం చొగి గూరుచుండి సం
బరముతో జని కీర్తించబడుచునుండు
రొకచెంత వెలజంతలుండిరంచు కప్పుంగి
లించి సిగ్గున దలపంచుచుందు

రీ శమంతకమానికం బెవని యింట
నుండునో వానియింట నేపొందు ప్రౌఢ
లైన జదువరులైన రేండ్లైన గాని
దీని గొనియాడ జిహ్వలే తేని తరమె.

క॥ అని పల్కుచు వినురతనము
కనికరమున రతనమీయగా గైకొని యొ
య్యన మ్రొక్కి సంతసంబున్
బనుపడ దనయిల్లుజేర బయనంబాయెన్.

క॥ ఇచ్చటికత యిట్లుండగ
నచ్చోటన్ సత్య వెన్నునంపలి గొనముల్
మెచ్చుంపగు నందంబును
నెచ్చలిగమి సెప్పగా వినియె దగులూనన్

చ॥ తగులము నాడునాటికి నెదన్ జిదురల్ బొనరింపనెంతయున్
బెగడివితాకుజెందు చెలిబిందముగాంచునొకోయటంచు లో
దగిలెడు సిగ్గుచే బయికి దా గననీయక దాచుచుండు న
మ్మగుదకుకంతుగాయిడియు మోపగుసిగ్గుసమంబులత్తరిన్

ఉ॥ ఒంటరిగూరుచుండి మరుడుత్తలపెట్ట గలంతబారి వా
ల్గంటిదలంచు నిట్టు మరుకాకల కోరుపజాల చుట్టువా
ల్దంట కరంబు నన్ను తనదాపున జేరిచి బుజ్జగించుచున్
జంటియబోలు మోవి చవిజూడగనిచ్చినదాక నెంతయున్

సీ॥ అవటుతో జని వెన్ను నదిరించి యెదయందు
నుదుటుగుబ్బలు బిగ్గనదుము టెపుడొ

సింగారముంగారు చెంగావి నునుమోవి
పానకంబూని నే నాను ఎపుడో
చికిలద్దములనేలు చెలువుని చెక్కిళ్ళ
చెలువుమై ముద్దాడ గలుగు ఎపుడో
తొలుకారుమబ్బు సొంపులు గుల్కు మరునయ్య
నిండుకౌగిటిలోన నుండు ఎపుడో

కొల్చువారల కోర్కెల గూర్చుగిడ్డి
వేలుపున్నావకబుట్టిన మేలితావు
లైనకరివేల్పు హజ్జలబూని కడిగి
తనరు నీటిని నాతల దాల్చు ఎపుడో.

ఉ॥ కన్నుల కర్వుదీర దమకంబున నాతని నవ్వుమోము నే
నెన్నడు జూతు వీనులకు నింపులు నింపెడు వానిపల్కు లే
నెన్నడు విందు వేడ్క లిగురించగ గూర్మి గవుంగిలించి న
న్నెన్నడు దన్పు గంతు నికనెన్నడు బంటుగ నేలుకొందునో.

సీ॥ కరివేల్పు నొసలిచందురు తేటగాంచక
తగులు పెంజీకటి తలగు ఎట్లు
బలురక్కసులగొంగపలుకువానలు లేక
నీ విరాలపుటగ్గి బోవు ఎట్లు
సరిలేని దిట్టవాతెరతేనె యనుమందు
జెందక మైకాక డిందు ఎట్లు
మరునయ్య కేలుదామరతూండ్లు లేకున్న
బట్టి కోర్కులమోపు గట్టు ఎట్లు
జెలగి కంతుండు బరపు పూజిలుకు గముల

నడ్డగించగదేయని యచ్చెలువుని
పాలనెరిగించగా నొండ్ల బంచుటెట్లు
పంచకుండిన నామేను బట్టుటెట్లు.

ఉ॥ ఆతనివాతెరం గడిసి యల్లన నానగ బిల్లగ్రోవి ము
న్నేతరినేమిసల్పెనో బళీ నెరిచెక్కులపై జెలంగగా
జేతులనెన్ని పున్నెములు జెసెనొకో తొలి గొండగోగుపూ
వ్రేతలు నేమినోచిరొకో వెన్నునితోడనుగూడియాడగన్

ఉ॥ ఇంపునుసొంపునుం గలిగి యెమ్మెదనర్చెడి వన్నెకానికిన్
రంపెయనంజెలంగు నొకతాగనుగూరిచి యంచచందముల్
బెంపునుగల్గు కన్నియకు బిగ్గరనంటెడు బెంకెనొక్కనిన్
గొంపలుగూల్చుగా నలువ కూళతనంబులకెల్ల నెల్లయై.

ఉ॥ తావులు కుందనంబునకు దాపురమైనటు లించునందు బల్
పూవులుబండ్లు గల్గినటు బోల్పగు చక్కదనంబు రంగునున్
గోవెలకబ్బినట్లు కులుకుంబలుకు ల్మెరువైన యంచకున్
దావలమైన యట్లు నను దప్పక వెన్నుడు గారవించినన్

సీ॥ బంగారు తగటుదుప్పటివాని నావాని
గావించగదవమ్మ గంగనమ్మ
బలునెమ్మికుంచె యాదలవాని నావాని
గావించగదవమ్మ రావలమ్మ
సుడివాలు సంకుదాల్చెడువాని నావాని
గావించగదవమ్మ గంటలమ్మ
ఎనలేనివాని చక్కనివాని నావాని
గావించగదవమ్మ గద్దిలమ్మ

పైడి రతనాలసొమ్ముల బరగ నిత్తు
పసుపుకుంకుమ తెల్లనివసనములును
కప్పురము గంధమును మీకు నప్పగింతు
నాదుమగవాని జేయరే నల్లవాని.

క॥ అని యెద గుందుచు నుండగ
దనకడకున్ వాణినాగ దనరెడు చెలి రి
వ్వన వెన్క వైపుగా జని
కనులన్ గైదమ్మిదోయి గట్టిగమూయన్.

క॥ ఉలికిపడి పిదప గనుం ద
మ్ములు మూసిన మగువపేరు బొల్పుగ దెలియం
గలుగుటకై మదిలోపల
దలతున్ జెలికత్తెనాగ దనరెడు వాణిన్.

చ॥ అనిన నెఱింగెనంచు జెలియంతట జేతులుదీసినన్ గనుం
గొని చెలియా నినున్ దెలియుకోరికబల్కు వెలంది వేడుచుం
డినతరి నేలవిప్పితన నెచ్చెలితెల్వికి సంతసించి లో
దనపొరపాటు దూరిచి వితాకుపడన్ సరిగాంచి రిద్దరున్.

ఉ॥ అంతటసత్యభామ కనులందము చందము విన్నవోవుటల్
మంతగు నాటపాటలను మాని కలంగుట గాంచి లోన నే
వంతయు లేక యిట్లు బలువన్నెలు చిన్నెలుడిందియుండ దీ
జంతయటంచు నెంచి పిలుచన్ బలికెన్ జతగూరుచుండియున్.

చ॥ చెలియిటు నేల గుందెదవు చెప్పుము నెచ్చెలులెవ్వరైన నెన్
గలతయొనర్చిరో మొగులుగారియ పెట్టిరొ లేక తల్లి సీ

కలమట జేసెనో యెవరికైనను నీపయి నీసుగల్గెనో
తలిరులవిల్లు బూములికి దాలిచి కంతు డలంతబెట్టెనో.

సీ॥ బంగారు జలతారు పట్టుచీరెలు వేన
వేలు చిల్కులయందు వ్రేలుచుండ
రహిమించు పైఠిణీరవికె లిచ్చుకొలంది
ననువైన పెట్టెల నదిమియుండ
సొగసైన సొమ్ము రోజున కొక్కరీతిగా
గట్టించి బరిణెల బెట్టియుండ
గమ్మకస్తురియు గంధమ్ము పున్గు జవాజి
మేలి చెక్కడపు డబ్బీలనుండ

పట్టెమంచాలు పరుపులు పల్లకీలు
జాళువాగిండ్లు మించు టద్దాలు జెండ్లు
నాటచేడియలును పనిపాటవాండ్రు
గలుగ నీవిట్టు లలమట నలగ నేల.

క॥ అని నెచ్చెలి పల్కిన విని
తన మది కోర్కెలును సిగ్గుపడబా టొదవిం
చిన నేమియనక వెనుక
వ్వునకుఁ జేటెత్తు సిగ్గు బొరలగ ననియెఁ

గీ॥ మూడుజగముల బోటులతోడ గూడి
యొప్పుగా జెప్పరాని పల్కుండదరయ
గాన దెల్పెద నీకు నిక్కంపుమాట
వినుము మేల్కీళ్ల చెలులు పాల్గొనగవలయు.

చ॥ చిలుకవజీరు పూముల్కి చెచ్చెర గైకొని నాయెషన్ హాః
హాళియొనరించె తాళగలనా యెలనాగల నాము మీర
ట్టలయగ జేయ నాపనియటంచు కషంక నషకంజేసెదుఁ
వలమురితాల్పుజేరి తెరవా తరువాయి యొఱుంగజెప్పః

సీ॥ మురువుమేన్గలవాని సెరిమించు నెరమించు
నొరయించు సిరిగూడియుండువాని
నునుపుజెక్కులవాని ననతూపులననోపు
కనుచూపులను సొరుగాంచువాని
బలుపువ్వుటమ్ములు గలవాని గలవాని
గలవానికొడుకుసొంపొలుకువాని
యెగుబుజంబులను జెన్నగువాని నగువాని
నగువాని కెమ్మోవి సొగసువాని

మేటియగువాని రక్కసికూటువులను
గోటమీటెడువాని జమ్మెటియసట
డంబుమీరంగ జేయుపుట్టంబువాని
గలుపగదవమ్మ నామేను నిలుపవమ్మ.

క॥ అని తనచెలి పల్కినయం
తన సత్యకు ననియె నింతతహతహ జెందం
బనియేమి గొల్లబోంట్లం
దనియించెడువాడు నీకు నాకరుగాడే

శా॥ నీవాల్చూపులు నీదుముద్దుమొగముఁ నీలేతనవ్వుంబసల్
నీవాటంబగుగుబ్బచన్నుగవయుఁ నీమేలికెమ్మోవియుఁ

నీవేసంబును నీదుజవ్వనము నీనెమ్మేని సింగార మా
హా వెన్నుండుగనుంగొనన్నిలుచు నే యాంవంత నేపేనియున్.

సీ॥ వలరాజు పువ్వుటమ్ములకు జిక్కని దిట్ట
తమిజెందనట్టి గోనముల పుట్ట
తలయూచి యెద మెప్పవలను గాంచనివాడు
గడువిరాళికి బాలుపడనివేడు
పలుకరించగ నాసపడని రాకొమరుండు
నవ్వనుంకించని జవ్వనుండు
చేసన్నలనుపనుల్ సేయ నెంచనిజాణ
పలికినంతనె రిచ్చపడనిగాణ

కులుకుచూపులు జూడని కోడెకాడు
మదిని యువ్విళులూరని చదురుకాడు
లేడుగద నిన్ను విని కన్నపోఁడలందు
వెన్ను డాగునె నీలాగు విన్నవింప.

చ॥ అని చెలినూరడంబలికి యమ్మరొ నేనిక నల్లనయ్య యుం
డిన పటికంపుమేడను కడిందికడాని మెరుంగు మెట్లదా
రిని జని లోనికిం దరిసి రివ్వన బెన్నెలిపట్టు పాన్పుపై
దశరుచునుండుసామిగనువమ్ములకుఁదనివారగాంచియుఁ.

గీ॥ అంతిపురిలోని వెన్నునిల్లాండ్రనెల్ల
నెడముగా జేసి యపను గావించిమించి
మించు నీసారునెల్ల గుప్పించి తమిని
ముంచి తేలించి యిటకు రప్పించుదాన.

క॥ చూడుము నా గడుసరితన
మోడకు వాడనుము తెగున నొ్ంచన్ మదిలో
జూడకు మిందుల కొరలకా
వేడకుమని వెడలె బోటి వెన్నుని కడనుకా.

క॥ అని చెప్పిన విని యతనిం
గనుగొని శౌనకుడు మొదలుగాగ వారల్
వెనుబత్తి సత్య యను సీ
ననబోడి యవలికతకా వినకా నలుమనన్.

ఆశ్వాసాంతము.

క॥ వినినన్ బాడిన గోప్చిన
గనినకా మొ్రిక్కిన దలంపుగావించిన వి
ల్చిన వేడుకొనిన గూడిన
జనువున మన్నించువాడ జగముల తేడ.

అచ్చ తెలుగు కంద గీత గర్భ చంపకమాల.

చ॥ ఇల సిరినేల్గొరా జగము లేద్రైరగావగ జాలువాడ చ
ట్టల వలతీ కడుం దగుకడానిపటంబును దాల్చుతోడ యొ
మ్మె లునరుదారగామిగులు మేన్మెరుగొప్పెడి మేలిపొ్రిడ మె
ప్పుల బరణీ కలం పగను బొల్చెడు సోను వంచుగాయడా.

గర్భ కందము

క॥ సిరి నేల్గొరా జగము లే
ద్రైరగావగ జాలువాడ చిట్టలవలతీ
అరుదారగా మిగులు మే
న్మెరుగొప్పెడి మేలిపొ్రిడ మెప్పుల బరణీ!

## గర్భ గీతము.

గీ॥ జగము లేడ్తెరగావగ జాలువాడ
తగు కడానిపటంబును దాల్చుతేడ
మిగులు మేన్మెరుగొప్పెడి మేటిప్రోడ
పగనుగొల్చెడు సోకులవంచురాయ.

## చంద్రవర్త్మవృత్తము

చుట్టువాల్ మిగుల సొంపు గులుకుసేల్
దిట్టయాల్ మెరుగుదేరు నలుపుడాల్
మెట్టుజాల్ తళుకు మేడగములచాల్,
వట్టు లేక గలవాడ బలియుడా.

క॥ గొనముల కిమ్మగు జంగా
హనుమయ గావించినట్టి యచ్చతెలుగునన్
గొనబారు సత్య పెండ్లిం
చనరున్ దొలిగ్రుక్క ఇది యనన్ జెలువారున్.

శ్రీరస్తు.

# శుద్ధాంధ్ర నిర్వచన

# సత్యావివాహము.

## ద్వితీయాశ్వాసము.

క॥ సిరులకు నిరవగు వాఁడా
దరిజేరినవారి [illegible] వాఁడా
కరకున [illegible] వాఁడా
నెరిజగము నేలుపాలిట నేర్పరి వాఁడా.

గీ॥ సూతుఁడను, సత్య [illegible]
వాణి తనయుండ [illegible]
చెలియ మొగమైన [illegible]
బడియె [illegible]

క॥ పడమటి [illegible]
గడు వేడుక [illegible]
[illegible] బుక్కి—
పొడియున [illegible] సంజ [illegible].

ఉ॥ పేర్మిగాన చిమ్మటల్ జముని, [illegible] సోకులన్
మార్కొనియెన్నులన్ జమునమూఁగ [illegible] గాంచుచున్

దార్కొని కస్తురిఁ మిగులదట్టపుమబ్బును గెల్చియెంతయున్
గార్కొనుచీకటు ల్గవిసె గన్నులు గన్పడకుండ గాటమై.

గీ॥ అంత సత్యయు నెంతయు నవ్వంత నుంత
నిదురజెందక తనమది గుదురుకొనక
పువ్వుటమ్ముల యెకిమీని పోటువలన
దత్తరము బొందు పీద్వడు తాల్మి గుందు.

ఉ॥ కుయ్యిడుచున్న దాని విరికోలలనేయకు పూని యింక నీ
నెయ్యము చాలుగాని తరి నీకిదియే యని యెంతువేని మీ
యయ్యకు జెప్పి నీదు పొగరార్చెద దుర్భ్యకు పొంగినట్టి పాల్
పొర్రియ్యకి బాలుసుమ్ము మది బొంగకు క్రుంగకు చిన్న పోలికన్

గీ॥ పూవిలుతుడేడ పెద్దనిప్పుకలతోడ
నెదనిటులుగాడ బలుముల్కు లేయుటేడ
కంతుడవుగావు నాపాలిదుంతరాత
పీవుగాకున్న కనికరం బింతదవ్వ.

క॥ ననబోడుల నొప్పించుట
మొనగాని తనంబుగాదు ముమ్మొనవాల్గ
ల్గిన జోదువంటి వానిన్
గని తాకుము నీబడాయి కనుపడు నచటన్.

క॥ సిరిగల్లు దొరకొడుకు నని
గరువంబున గ్రిందుమీదు గానక చెలుచన్
గరితల గారించెద విది
దొరకొడుకులకుండ దగిన దొడ్డతనంబే.

ఉ॥ బంటుతనంబుజూపెదనటంచు సుదూరముగాకయుండుబోయె ను
క్కంటిని మారుకొన్నపుడు కాలిచివ్రేలిని బాదిజేసినా
డంట తలంచిజూడ బుర్రటప్పులు లోపలబాల్పటస్లెయున్
దుంటలవిండ్లు పైకెగయు తుంటరిమూకలు జంటలేవిగో

సీ॥ వేడితో వాడితో డ్డ్రోపు జేసెనటన్ సి
వారుసంఘులు వుట్టాలుగాను
తియ్యని చెరుకు చేతికినంది జపియించు
వొప్పనే సీల్లు చప్పగాను
జుమ్మను తేంట్ల ఓంటమ్మ సినిమను
వేర సిగౌనయు పెనుదానొదూర
వెసమీర గసిడీర సుసురు లుంచ్చొన చో
సీవాడిముల్కులు సేసయు

పుప్వబోడుల కొమ్మల బూన్కమీ
రవ్వజేసెన విదిరేండవాడికసు
ముప్పతిప్పలు బెట్టదే తప్పు
పిన్నవే యింక సిమేను పేలిపోను.

గీ॥ అనుచు నీకీతి గసికసంబునను వాగి
తిట్టుచున్నంత దూరపు వెనుకంత
చలివెలుగు రాక వీసి మసల్ చక్క జేయ
దీయు వెలిదువ్వెన దూప్ప తెల్లుచాచె.

సీ॥ వగబాసియున్న యాల్మ గలరాండి సేయు
బరతెంచు మసుచుట్టు వాలనాగ

నెరజవ్వనమున జూపఱియౌ నెలంతుక
    మురువుగా రేడు ముద్దుమోమనంగ
ఆకసంబను గోడయందు రాతిరియను
    ముద్దరాలిడు నిల్వుటద్దమనగ
వేల్పులెల్లరు గూర్మి విందారగించుచో
    నెరిమించు వెండిపళ్ళెర మనంగ

కోర్కు లూరించు తెలిమందుకుండ యనగ
జాల్వుతేజు లనియెడు బెజ్జములు గల్గి
చల్లదనమును జల్లించు జల్లెడనగ
నింగి గనుపట్టె నపుడు రేసంగడీడు.

సీ॥ జగములన్నియును ముంచగనొప్పుతరిని యే
    పారి పైపచ్చు మున్నీరనంగ
రేనాతి నెలయను జేసికి వలపుతో
    గట్టనిచ్చెడి తెల్లపుట్టమనగ
చందురుండను మెఱుగుం దివ్వెచేనొప్పు
    పాలగచ్చిడు నాటపట్టనంగ
మల్లెపువ్వులుదాల్చి మంచిగంధమలంది
    నగుచుండు మగువల సొగసనంగ

రెల్లుపాలను వెలిదమ్మి మల్లె మొల్ల
వెల్లి జాబిల్లి పూసిన యుల్లి వెల్లి
మొల్లముగ గెల్చి చీకటి నెల్లబిల్చి
నిండువెన్నెలదగె పిండినెరపినట్లు.

గీ॥ కంతుని పెనుబారిలోఁబడి యింతి కలత
బారికుందు సత్యయనుచు గోపచుట్టు
పైని రోకటిపోటు క్రైవడిసి నగ్గి
గురియుచును నిండువెన్నెల చందురుని గాంచి.

క॥ అల్లునికి తోడుగా జెను
బల్లెంబులు బూని పెలుల బాముల బెట్టన్
మెల్లగవచ్చితె బెద్దలు
వెల్లముగా గన్న మోము తెలుపగుటెపుడా.

క॥ పుట్టితి సిరి తోడై లో
ల్పట్టిగ బాల్యదశలీ జగమునందుగు నిన్మక్
దొట్టితి వెన్నుని మఱదివి
కట్టా నీవిట్లు జేయ గావన రౌ యొంటర్.

చ॥ గురుని పడంతితోడ గనగూడినవాఁడన టంచు లోన వా
నెఱిఁగియు నెత్తికెక్కుమనె నింతుల నిర్వరి నిచ్చ కొంకకే
మురియుచుమిత్తిగొంగతుది మోసమొనర్చెడుదుండగీంద్రమున్
గరితలు తల్లులైన వెలకత్తియలుం బలె గానుపించరే.

క॥ సిరితోఁబుట్టితి వని లో
గురుతెరుగక యంద్రు నిన్ను గొప్పగు విసపు
త్తరి దరికొనగా బుట్టిన
వెరవరి విడి నీక చెల్లు వేరన నేలా.

సీ॥ కడలిబెంజిచ్చు సాపడి సుంతమేన్వొంచి
విసముతోడను బయలె వెడలివచ్చి

చిచ్చరకంటి పై నీక నట్టిటును బొర్లి
రాహుకేతువుల కోరల మెలంగి
నెలనెలకును వేడినెలవు జెల్మిని జేసి
పొదుపుగొండను నెగ లడర బెరిగి
కడుకాకచే దెల్లబడు జబ్బునను దూలి
పడుచుల బలుతిట్లబడుచు ముదిసి

నట్టి నీవెట్టి వారల కరసిచూడ
జల్లదనమిత్తు వనుమాట పొల్లుగాదె
తెలిసితెలియక నిను జలివెలుగటందు
నిక్కముగ మింటనిప్పులు నెరపుతేడ.

గీ॥ విసముతోబుట్టి మిగుల గక్కసముదోప
దండిగనిగలంచి తమ్ములదాయ వగుచు
పగలొనర్చెడివాని పెక్కబాపు జెంది
చల్లగా రేయిదిమ్మరి జారెదౌర.

క॥ అనికంతుం గలుచలరా
యని దూరుచునుండ జల్లనగు తెమ్మెర మె
ల్లనవీవ నయ్యెదన నది
యును విసమై నిప్పుగాడ్పెకోయనదోపక్.

క. వలినాలిగాలి నన్నిటు
చలపున గారించ నీకు జనునే నీవెం
జలువతనంబున కిమ్మగు
మలయంబునబుట్టు వెందు మాటలతివాకడా.

గీ॥ చెనకునకు నేస్త్రకాడు బల ... పలుకు
నన్నటుల నగ్గిత్తో నే... ... జేసి
జగములేచ్చ నిన్నుసుతుల ... ... నెంచు
వితము వితపంక్త చెప్పను ... ...

ఉ॥ పాములచేత బ్రింగబడి బన్నని ... ... ... సిక్
బాధపగబైటవచ్చి యదిఁ ... యున ... ... ... ... వే
రామని తోటలఁ జెరిపి హాయన గొ... ... లేగొట్టు నీ
తో మరియెవ్వరీడు బలుదూండుకుడుం బను ... ... ... రే.

క॥ ఈరీతి దిట్టుచుఁ ...
బారింబడ ... ... ... ... నా
క్కోరో కోయని ...
పూరింపఁ గూసె కోడిపుంజుల ... ...

సీ॥ వేవెల్గురాకను విని సంజదిట్టిన
ముత్యాలసాపట ... ...
తరిరేడు రేనెలంతను ... ... ...
తళుకులు ... త్రనాల ... యాగ
చాయయఁ బోటి మెచ్చగబొ ... ... ...
క్కంపుటో ... ... ...
దూర్పనుచెలి యుబ్బుతో ... కవాడిగి ...
ట్టిన మగరాతి గుంజియవాన

పట్టపగలింటి రాజురా బయనమైన
పొడుపుగుబ్బలియను బిచ్చుబుద్ధిగాల్ప

రివ్వుమనితొల్త లేచు పెఁ రవ్వ యనగ
నక్కజము మీరఁగాఁ వేగుజుక్క వొడిచె.

చ॥ తెల తెలవారె దూర్పుదెస తెమ్మెర మెల్లవీవఁ జొచ్చె ది
న్నెలసొబగంతయుం దరిఁగె జెర్మిబులుంగులు గూళ్లనుండియే
కలకలలాడె నింపుదొలుకఁ విను జవ్వని మేనఁ గప్రిపుఁ
గలపమలందిన ట్లుమరె గల్లుమటంచు జగంబు మేల్కొనెఁ.

సీ॥ తమ్మిపూబోడికందము వింతగాఁ వచ్చె
రేవెల్గురాల సిర్నిలువఁ జొచ్చె
జక్కవలొండొంటి జతగూడుటకు మెచ్చె
నిరులకు దెస లేక సెందువొచ్చె
చెనటి చేడెలకు మోమున నెవ్వగలు నచ్చె
గడలెల్ల వెల్వ జొక్కముగ హెచ్చె
జిప్పురటాకులనున్న యివమంతయును విచ్చె
వెస మరుండించు విల్ విడిచిపుచ్చె

గలువపసలొచ్చె పురిపుల్గుగములు విచ్చె
జడుపుదొంగల మైవ్రిచ్చె జగము వెచ్చె
పారులను సంజవార్చెడి పనులు త్రిచ్చె
పొడుపుగుబ్బలిపై బ్రొద్దుబొడిచివచ్చె.

గీ॥ గుడుసుకైదువజోదు మేల్కొల్పువాండ్రి
పాటలను బద్దెముల దెల్లవారుమున్న
లేచి తరిచెయ్వులను దీర్చి లేతజవ్వ
నంపుచెలి నోర్తు నుడుల దేలింపుచుండ.

సీ॥ ఒకముద్దుచెలిదిద్దె నొగి సన్ననామంబు
నొకకొమ్మ సెరతమ్మె నొసగెచుక్క
యొకబోటి వలెవాటు నొప్పుగా సవరించె
నొకనెలంతయలంత నునిచెఱంగు
లొకజంత కడువింతలోలుకు వస్త్రనిచ్చె నొక
మించుబోడి పేరుంచెమెడను
నొకతె కైదువుసంకు హొయలుగా గుదిరించె
నొకముద్దురా లద్ద మూనె నెదుర

మంచిరతనాలపీటపై మగువనిల్పి
యెన్నియో చెయ్వులను మురిపించి రప్పు
డెలమినొక పెండ్లియగువారి కిన్నియుండ
నేమియనవచ్చు వెన్నునియింపుసొంపు.

ఉ॥ అప్పుడు వాణి సత్యకడ నాడినమాటలగూర్చి యెంతయో
యొప్పిదమైన చెల్వమున కొప్పగువేసముబూని సొంపుమై
జిప్పిలసన్న చక్కెరను జిక్కని తేనియబూలచెండులన్
గప్పురపున్ విడెంబులను గానుకగా గొని వెన్నునిం గనన్.

గీ॥ వయనమాతోడ నెదురైన వంగ్లగంప
గాంచి మదిలోన బొంగి రొక్కింబొసంగి
యేరుకోల్పండ్లగెకొని యింపుమీర
మరునిగన్న య్యాదేవిడీ కరుగునంత.

ఉ॥ వాసివహించు వాణిగని వాకిటికావలివాడు వప్పగా
మోసరిలంగబోవు చెలినొప్పగగాంచిన వెల్లజనులు

బోసెను తొండముల్ పయికిబూసిచి చల్లనినీరు రివ్వునన్
దోసిచనన్ సెలంత యుసిరో యివి మాచెలిపాలివన్నటుల్.

గీ॥ ఇట్టుచని యెడకేగెఁ వెద్దిగోరి
యెవరికడ కేఁగ్వరి తెప్పు నీ విటులరమ్మ
టంచుబల్కెడు తొత్తులగాంచి వారి
సేవియో మంచిమాటల నితవుపరచి.

ఉ॥ పూచిన మల్లెతీవియలు బూనికగాగ గడాని మెట్లపై
దాచెడియెట్టితమ్మల నదల్చెడి యడ్డుల బల్ బెడంగు లా
హా చలివెల్గురాపణకులందున వెన్నుని మేడలచ్చికెం
తేచెలువారు బొట్టునిడ తేజున వెల్గెడు మోమునందగున్.

ఉ॥ అత్తెలిరా మెరుంగు పనియందపు మేడచిడీల వేల్పురో
కత్తియలబ్బురం బెసగ గన్గొననిల్చి రసం గడాని కొం
జిత్తరువుల్ సెలంగి చెలిచక్కటగందము బూయ గన్నుపై
కెత్తి కనుంగొనంగ సిహీహీయని నవ్వట లబ్బురంబగున్.

గీ॥ మేడపై వాకిటను జొచ్చు మెలతగాంచి
చిన్నపడుచులు మరియాద జేసిలోని
కేగుదమురమ్మ చూచెద వేల రమ్మ
టంచు పనులాగ జనియెడు నట్టితరిని.

సీ॥ ఇటురమ్మ చిన్న ముచ్చటయంచు బిల్చుపం
జరపు జిల్కలకు జక్కెర యొసంగి
నడకసొంపులకు వెంబడిదొలు రాయంచ
గమి తమ్మికాడల గట్టివైచి

యాటపాటలను టాటోటు జేసెడు బోంట్ల
కుడుగరల్ కప్రింపు విడెములిచ్చి
గౌరవంకలకు దేంట్లకును గుంచె పిట్టల
కింపైన కానుక లిచ్చి తనిపి

మరువ కచ్చోటి యంచరి మచ్చికలను
యెట్టులోకాంచి యాజగజెట్టియున్న
లోనిమఃగరాల మఃగరాఽజానుమీారి
యబ్బురంబౌ హజారము కరుగునపుడు.

సీ॥ పదియారు వన్నెల పసిడిముప్పిరిత్రాళ్ళ
యుయ్యాల గీల్బొమ్మ లూచుచుండ
పాలుపారు బంగారు పూవారములు సన్న
మంచునా బన్నిటి సాంచజల్ల
జంత్రముల్ వేలుపుంజంతలాకోయన
హరువైన పాటల నబ్రిపరచ
బలురంగురతనాల కలికి చిత్తరువులు
ముడిచి మేల్ కపురంపు విడెములీయ

రుక్మిణీ హెురంగుతోడ బిసుంపవెలయ
దనయొసంగెడి యాచలు దలనుదాల్ప
నెందరెందరొ వాల్గంటు లెదురుజూడ
దిట్టయై మించు నా జగజెట్టి కపుడు.

క॥ మొక్కికొని చన్న కాన్కలు
రక్కసిసూడునకొసంగ బాబ్బల్కులజో

డక్కొమ్మ గాంచి యెంతయు
మక్కువ దోపంగ నేమొ మాటాడికడుఁ.

క॥ సీరాకకు గత మేమని
గారాముఁన నడుగ గుడుసుకై దుపజోదున్
గూరిచి యిట్లను జెలి య
య్యారే నెరప్రోడ విట్టు లడుగుదె నన్నుఁ.

గీ॥ అనిన వెన్నుండు దనమది నరసిచూచి
గుట్టుగలమాట యాట లో గురుతెరింగి
వినదగిన గట్టిపనివాండ్రనునిచి తక్క
గలుగు రుక్మిణి. మొదలైన చెలులనెల్ల.

గీ॥ తానమొనరించి సాపడుతరి యిదేయ
టనుచు దరిదెల్పువారిచే వినగవచ్చె
గాన మీరెల్ల రిరవుల లోనికరిగి
యోగిరము దినుడన వార లేగిరంత.

క॥ వెన్నుని కిట్లను చెలియో
యన్నా యొకమించుబోడి యందంబులకుఁ
డన్నియ రాకన్నియ బలు
